News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :252 | ఖమ్మం | బుధవారం అక్టోబర్ 22, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

ఐదేళ్ల కనిష్ఠానికి గాలి నాణ్యత..

## ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యం



- 24 గంటల్లోనే పెరిగిన సగటు పీఎం2.5 సాంద్రత
- 156.6 మైక్రోగ్రాముల నుంచి 488కి పెరిగిన పీఎం2.5 సాంద్రత
- కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాలు

వివరాలు 2లో..

## ట్రంప్-పుతిన్ సమావేశం వాయిదా

- హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో జరగాల్సి ఉన్న ట్రంప్ - పుతిన్ సమావేశం
- ఇరుదేశాల విదేశాంగ మంత్రుల మధ్య చర్చలు వాయిదా పడ్డాయన్న వైట్ హౌస్
- ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారంపై ఇరుదేశాధ్యక్షుల మధ్య బేధాభిప్రాయాలు

వివరాలు 2లో..



## అడ్లూరి, శ్రీధర్ బాబే నన్ను బలిచ్చారు..!

మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- నా మానసిక హింసకు వాళ్లిద్దరే కారణం
- వీళ్ల కారణంగా రోజూ క్షోభ అనుభవిస్తున్నా
- మొదటి నుంచి ఉన్నోడిని పట్టించుకోరా
- పార్టీ ఫిరాయించినోడికి సభ్యత్వం లేదు..
- సంజయ్ కి పదేళ్లు దోచుకున్న అనుభవం ఉంది
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేదన



హైదరాబాద్/జగిత్యాల: మంత్రులు అడ్లూరి లక్ష్మణ్? కుమార్, శ్రీధర్ బాబు తన మానసిక క్షోభకు కారణమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను మేకలా బలిచ్చారని వ్యాఖ్యానించారు. తనకు ఏ పదవులు అవసరం లేదని.. ఇకనుంచి కార్యకర్తలను కాపాడుకోవడమే తన పని అని అన్నారు. పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా..? అంటూ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి నుంచి కాంగ్రెస్?లో ఉన్న వారిని పట్టించుకోరా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించినోడికి ఇప్పటికీ సభ్యత్వం లేదంటూ పరోక్షంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఏంటో అర్థం కావడం లేదు.. పార్టీ ఫిరాయించినోడు చెప్తేనే పనులు చేస్తున్నారని జీవన్ రెడ్డి అన్నారు.

మొదటి నుంచి ఉన్న వారిని పట్టించుకోరా..? ఆవేదన చెందారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రయారిటీ ఇస్తూ, మొదటి నుంచి ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నేరుగా ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది. సంజయ్?కి..

వివరాలు 2లో..







## జూబ్లీహిల్స్ నామినేషన్లు 150కి పైనే..!

చివరి రోజు భారీగా దాఖలు

3 గంటల వరకు క్యూలో ఉన్న వారికి టోకెన్లు

ప్రధాన పార్టీల నుంచి నవీన్ యాదవ్, సునీత, లంకల

బరిలో ట్రిపుల్ ఆర్ బాధితులు, నిరుద్యోగ సంఘాల నేతలు

హోరాహోరీగా సాగుతున్న ప్రచారం

వివరాలు 2లో..

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

అక్టోబర్ 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్
అక్టోబర్ 13 నుంచి 21 వరకు నామినేషన్లకు గడువు
అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన, 24న ఉపసంహారణ
నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక
నవంబర్ 11న కౌంటింగ్

## జనజీవన స్రవంతిలో కలవండి..

మావోయిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు





- పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- విధి నిర్వహణలో పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడిన సీఎం
- అమరవీరుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా
- సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానమని కితాబు
- తమ హయాంలో 16 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి
- 'బలిమెల ఘటన'లో అసువులు బాసిన 33 మంది పోలీసుల కుటుంబాలకు స్థలాలు
- పోలీసు అమరుల సంస్మరణ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి
- నిజామాబాద్‌లో హత్యకు గురైన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా

వివరాలు 2లో..

## రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

దీపావళి లేఖలో ప్రధాని మోదీ



- దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ లేఖ
- రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టామన్న ప్రధాని
- జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు వేల కోట్ల ఆదా అని వెల్లడి
- స్వదేశీ వస్తువులనే వాడాలంటూ ప్రజలకు పిలుపు
- త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందన్న మోదీ

దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## మా ఎమ్మెల్యే మీ స్టార్ క్యాంపెయినరా?



### కాంగ్రెస్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు

- కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు
- కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అని ప్రశ్నించిన కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని సవాల్

కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ ఎమ్మెల్యే పేరును కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అంటే 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' కాదని, అది 'ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ' అని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని బస్తీ దవాఖానాను

వివరాలు 2లో..

## కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కే లేదన్నారు. ఇక భారత రాష్ట్ర సమితికు ఓటేస్తే మూసీ నదిలో వేసినట్లేనని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా మంగళవారం నిర్వహించిన ర్యాలీలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా సమస్యలేనని.. ఒక్కటీ పరిష్కరించడం లేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలైన మహిళలకు రూ.2,500, తులం బంగారం,

వివరాలు 2లో..

## రామకృష్ణకు ప్రమోషన్.. సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నిక

- సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఏపీ నేత రామకృష్ణ
- చండీగఢ్ జాతీయ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఇంతకాలం ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన రామకృష్ణ
- ఏపీ సీపీఐకి నూతన కార్యదర్శిగా ఈశ్వరయ్య ఏకగ్రీవం



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటిదాకా సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కె. రామకృష్ణ ఇప్పుడు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. ఆయన సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చండీగఢ్‌లో జరిగిన పార్టీ జాతీయ మహాసభల్లో ఈ నియామకం జరిగింది.

వివరాలు 2లో..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముగిసిన నామినేషన్ల గడువు

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాకరేపుతోన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. 2025, అక్టోబర్ 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు ముగిసింది. చివరి రోజు 3 గంటల లోపు ఆర్వో ఆఫీస్ గేట్ లోపల ఉన్నవారందరికీ నామినేషన్ వేసే అవకాశం కల్పించారు అధికారులు. ఈ మేరకు 3 గంటల లోపు వచ్చిన వారికి టోకెన్లు ఇచ్చారు ఎలక్షన్ అధికారులు. నామినేషన్ దాఖలకు ఇవాళే చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. ప్రధాన పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, నిరుద్యోగులు, పలువురు ఓయూ విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి నామినేషన్ వేశారు. 2025, అక్టోబర్ 22న నామినేషన్లను పరిశీలించనున్నారు అధికారులు. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఇచ్చారు. 2025, నవంబర్ 11 జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుండగా.. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ అదే రోజు ఫలితం వెల్లడి కానుంది. నామినేషన్ల పర్వం ముగియడంతో ఇక పార్టీలు ప్రచారం హోరెత్తించనున్నాయి.

# జనజీవన స్రవంతిలో కలవండి..

## మావోయిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇటీవల కొంతమంది లొంగిపోయారని.. మిగిలినవారు సైతం పార్టీ నుంచి బయటికొచ్చి దేశాభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పునర్నిర్మాణంలో తమ కర్తవ్యం నిర్వర్తించాలన్నారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్‌లో మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ వి.సి.సజ్జనార్, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి... అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. 'అమరులువారు' పుస్తకాన్ని ఆవిష్కరించారు. 2008లో మావోయిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 33 మంది పోలీసు అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగించారు. "గతంతో పోల్చితే ఉగ్రవాదులు, మావోయిస్టుల కార్యకలాపాలు తగ్గాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నప్పుడే పెట్టుబడులకు రక్షణ కల్పించగలం. తద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడటంతోపాటు నిరుద్యోగులకూ ఉద్యోగావకాశాలు కల్పించవచ్చు. మావోయిస్టులు ప్రజాస్వామ్య విధానంలో ప్రభుత్వానికి సహకరించాలి. పోలీసులకు గౌరవంతోనే రాష్ట్ర గౌరవం పెరుగుతుంది. వారు ఇదే పనితీరు కొనసాగిస్తూ పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలి. నైతిక విలువలను పరిరక్షించాలి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అనుసరించడంతోపాటు ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి. చట్టాలను గౌరవించేవారికే ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఉల్లంఘించేవారికి కాదు. నిరసనలకు అనుమతినిస్తూనే సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చాం**

పోలీసులంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా. ప్రపంచమంతా నిద్రపోతున్నా... తాము మేల్కొని శాంతిభద్రతలను, సమాజాన్ని కాపాడుతుంటారు. విధి నిర్వహణలో ప్రాణాలు పణంగా పెట్టాల్సివచ్చినా వెనుకడుగు వేయరు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా రక్షణ కల్పించిన వీరులు ఎందరో. అలాంటి త్యాగధనులను స్మరించుకోవటం మన కర్తవ్యం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది విధినిర్వహణలో అసువులు బాశారు. తెలంగాణలో ఆరుగురు ప్రాణాలర్పించారు. ఇటీవల నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో మరణించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, పదవీ విరమణ వయసు వరకు జీతం

చెల్లింపు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల స్థలం మంజూరు చేస్తాం. పోలీసు భద్రత నిధి నుంచి రూ.16 లక్షలు, పోలీసు సంక్షేమ నిధి నుంచి రూ.8 లక్షలు చెల్లిస్తాం. 18 ఏళ్ల క్రితం 2008 జూన్ 29న ఒడిశాలోని చిత్రకొండ (బలిమెల) రిజర్వాయర్ వద్ద మావోయిస్టుల దాడిలో 33 మంది పోలీసులు అమరులయ్యారు. వారి కుటుంబాలకు స్థలాల కేటాయింపు సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. మేడ్చల్ జిల్లాలోని గాజులరామారంలో 33 కుటుంబాలకు 200 చదరపు గజాల చొప్పున స్థలాలను మా ప్రభుత్వం కేటాయించనుంది. తెలంగాణ పోలీసులు అవలంబిస్తున్న విధానానికి దేశంలోనే ప్రథమ స్థానం లభించింది. పాస్‌పోర్టు వెరిఫికేషన్‌లో విదేశీ వ్యవహారాలశాఖ నుంచి అభినందనలు వచ్చాయి. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘవిద్రోహ శక్తులు, ఆర్థిక నేరగాళ్లు, డ్రగ్స్, సైబర్ మోసాలు, కల్తీ, గుట్కా, మట్కా నేరాలకు అడ్డుకట్ట వేయాలి. డ్రగ్స్ కట్టడిలో ఈగల్ సమర్థంగా పనిచేస్తోంది. శాంతిభద్రతల నిర్వహణ, సంఘ విద్రోహ శక్తుల ఆటకట్టించేందుకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చాం. సాంకేతికత వినియోగంలోనూ మన పోలీసులు అందరి కంటే ముందంజలో ఉండటం గర్వకారణం. నేరం చేస్తే తప్పించుకోలేమనే పరిస్థితిని సృష్టించి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచారు" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

'అమరులువారు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవర్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి

**బేసిక్ పోలీసింగ్‌ను మరవొద్దు: డీజీపీ**

పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తి, ప్రేరణ నుంచి ఉత్తేజాన్ని పొందుతున్నామని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. తీవ్రవాదం, మతతత్వ ధోరణులు, అసాంఘిక శక్తులు, వ్యవస్థీకృత నేరగాళ్లను ఎదుర్కొంటూ ఎంతోమంది పోలీసులు వీరమరణం పొందారని ఆయన చెప్పారు. నిజామాబాద్‌లో ఇటీవల సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌కుమార్ మృతి చెందారని గుర్తుచేశారు. పోలీసులు తమ విధి నిర్వహణలో బేసిక్ పోలీసింగ్‌ను మరువకూడదని స్పష్టం చేశారు. చట్టప్రకారం అందర్నీ సమానంగా చూడాలని... ప్రజల విశ్వాసాన్ని, స్నేహాన్ని చూరగొనటమే ఫ్రెండ్లీ పోలీసింగ్ అని అన్నారు. నైపుణ్యాలను పెంచుకుంటూ జవాబుదారీతనంతో పనిచేయాలన్నారు. సాంకేతికత, కృత్రిమ మేధతో మంచి ఫలితాలు పొందవచ్చని చెప్పారు. అమరులైన పోలీసుల కుటుంబాలకు బాసటగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హోంశాఖ ముఖ్య కార్యదర్శి సీవీ ఆనంద్, టీజీన్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, నిఘా విభాగం చీఫ్ విజయ్‌కుమార్, అదనపు డీజీ మహేశ్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.

**పనితీరును బట్టే పోస్టింగ్‌లు**

"అధికారుల పనితీరుకు తగినట్టుగానే పోస్టింగ్‌లు ఉంటాయి. రాష్ట్ర పోలీసు విభాగంలో కీలక విభాగాల్లో మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచాం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు, రెండు కీలక విభాగాల్లో మహిళా పోలీసు అధికారులు సమర్థంగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 వేల మంది కానిస్టేబుళ్లు, ఎస్సైలను నియమించాం. స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే అవకాశం కల్పించడంతోపాటు పైరవీలు, రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా సమర్థత, అనుభవం ప్రాతిపదికన అవకాశాలిస్తున్నాం. పోలీసు సిబ్బంది పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేశాం. ఇక్కడి సీట్లలో 50% పోలీసు సిబ్బంది పిల్లలకుకేటాయించాం" అని సీఎం వివరించారు.

# మా ఎమ్మెల్యే మీ స్టార్ క్యాంపెయినరా?

- మొదటి పేజి తరువాయి

సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు ఉండటాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. "కాంగ్రెస్ పార్టీకి నీతి, రీతి ఏమైనా ఉన్నాయా?" అని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రలోభపెట్టి చేర్చుకుందని, ఇది అవినీతి కాదా అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పీకర్ వద్ద ఒకలా, బయట మరోలా మాట్లాడుతున్నారని, అసలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దుస్థితిలో వారున్నారని విమర్శించారు. దమ్ముంటే వారంతా తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికలను ఎదుర్కోవాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

ఇదే సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిపై పోరాడేందుకు బీఆర్ఎస్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య నేతృత్వంలో, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతకు ఆనంద్ సభ్యులుగా ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, అక్కడి సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక ఇస్తుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. అలాగే, బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఐదేళ్ల కనిష్ఠానికి గాలి నాణ్యత..

# ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత ప్రమాద కరంగా క్షీణించింది. కాలుష్య కారక సూక్ష్మ ధూళికణాల స్థాయిలు (పీఎం 2.5) గత ఐదేళ్లలో గరిష్ఠ స్థాయికి చేరినట్లు కేంద్ర కాలుష్య నియం త్రణ మండలి విశ్లేషణలో

తేలింది. దీపావళి పండుగ అనంతరం 24 గంటల్లో సగటు పీఎం 2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు పెరిగింది. అంతకు ముందు ఇది 156.6 మైక్రోగ్రాములుగా నమోదైంది.

2021 సంవత్సరం నుంచి ప్రతి ఏడాది దీపావళికి ముందు, ఆ తర్వాత సగటు పీఎం2.5 స్థాయిలు పెరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. 2021లో 163.1 నుంచి 454.5కి, 2022లో 129.3 నుంచి 168కి, 2023లో 92.9 నుంచి 319.7కి, 2024లో 204

నుంచి 220కి పెరిగినట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించడానికి అనేక కారణాలు ఉన్నాయని 'క్లైమేట్ ట్రెండ్స్' అధ్యయనం పేర్కొంది. టపాసులు కాల్చడం ద్వారా వెలువడిన ఉద్గారాలు, గాలుల వేగం తగ్గడం వంటి అంశాలు వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలని తెలిపింది.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి

# బుద్ధిచెప్పాలి

- మొదటి పేజి తరువాయి

4 లక్షల ఉద్యోగాలు, దళిత కుటుంబానికి రూ.12 లక్షలు, బీసీ సంక్షేమానికి రూ.లక్ష కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కేసీఆర్ మాదిరిగానే రేవంత్‌రెడ్డి కూడా మాటలు చెబుతున్నారని, రాష్ట్రంలో దోపిడీ పెరిగిపోయిందన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేస్తే, కాంగ్రెస్ సర్కారు కొద్ది కాలంలోనే రూ.3 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ మద్దతిస్తున్న వ్యక్తి అని ఆరోపించారు. ప్రజల మధ్యన ఉండి సమస్యలు వినే దీపక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కిషన్‌రెడ్డి కోరారు.

**ఆ రెండు పార్టీలూ ఒక్కటే: బండి సంజయ్**

భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని.. వారి పాలనలో జూబ్లీహిల్స్ ప్రజలకు ఒరిగిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. భాజపాను ఓడించేందుకు దేశమంతా ఎన్నికల్లో పోటీ చేస్తున్న మజ్లిస్ జూబ్లీహిల్స్‌లో ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లకు ఎంఐఎంతో ఉన్న అవగాహనే ఇందుకు కారణమని అన్నారు. కాంగ్రెస్‌పై కోపంతో భారత రాష్ట్ర సమితికి ఓటేయవద్దని.. భాజపాను గెలిపించి ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని సంజయ్ పిలుపునిచ్చారు.

రానున్న రోజుల్లో రాష్ట్రాన్ని మార్పు వైపు తీసుకెళ్లే పాలన కోసం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఎంతో కీలకమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. దీపక్‌రెడ్డి విజయం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు.

దీపక్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, భాజపా శాసనసభాపక్షనేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, కొమరయ్య, నాయకులు చింతల రామచంద్రారెడ్డి, గౌతంరావు తదితరులు పాల్గొన్నారు.

**రూ.6.25 కోట్ల స్థిరాస్తులు**

లంకల దీపక్‌రెడ్డికి రూ.6.25 కోట్ల స్థిరాస్తులు ఉండగా.. ఆయన సతీమణి హరితారెడ్డికి రూ.1.10 కోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు నామినేషన్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనపై 4 క్రిమినల్ కేసులున్నట్లు వివరించారు. రూ.8.14 లక్షల బ్యాంకు రుణం ఉన్నట్లు తెలిపారు. తన చరాస్తుల విలువ రూ.37.50 లక్షలు, భార్య చరాస్తుల విలువ రూ.94.13 లక్షలుగా తెలిపారు.

# ట్రంప్-పుతిన్ సమావేశం వాయిదా

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. హంగేరీ రాజధాని బుడాపెస్ట్‌లో ఈ భేటీ జరగాల్సి ఉండగా, ప్రస్తుతం నిరవధికంగా వాయిదా వేసినట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరుదేశాల అధ్యక్షుల భేటీకి ముందుగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌ల మధ్య చర్చలు జరగాల్సి ఉంది. కానీ ఈ సమావేశం కూడా వాయిదా పడిందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. అధ్యక్షుల భేటీకి ముందు నిర్మాణాత్మక చర్చల కోసం ఈ సమావేశం ఉద్దేశించబడిందని రష్యా పేర్కొంది. ఇరు దేశాధ్యక్షుల భేటీ వాయిదాకు గల స్పష్టమైన కారణాలు తెలియ రాలేదు. అయితే, ఉక్రెయిన్ యుద్ధం పరిష్కారంపై అమెరికా%–%రష్యా అధ్యక్షుల మధ్య భేదాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధానికి శాంతియుత పరిష్కారం కనుగొనే దిశగా సహకార చర్చలు జరపాలన్న రూబియో ప్రతిపాదనపై ఇరుదేశాల మధ్య విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయని సమాచారం.

క్రెమ్లిన్ వర్గాలు ఈ అంశంపై స్పందిస్తూ, ఇరుదేశాల విదేశాంగ మంత్రుల మధ్య "నిర్మాణాత్మకమైన చర్చలు" జరిగాయని పేర్కొన్నాయి. ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటివరకు ఫలించలేదని తెలిపాయి. ఇటీవల ఫోన్ సంభాషణలో ట్రంప్, పుతిన్‌లు హంగేరీలో భేటీ కావాలని నిర్ణయించుకున్నా, ఉక్రెయిన్ వివాదంపై అభిప్రాయ భేదాల కారణంగా సమావేశం తాత్కాలికంగా నిలిచిపోయింది. అయితే, జెలెన్స్కీతో వైట్‌హౌస్‌లో ట్రంప్ చేసిన చర్చలు మాత్రం సానుకూలంగా జరిగాయని అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది.

# రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్'..

మొదటి పేజి తరువాయి

అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు. ఈ దీపావళిచాలా ప్రత్యేకమైనదని ప్రధాని అభివర్ణించారు. దేశంలోని మారుమూల జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో తొలిసారిగా దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో అట్టుడికిన ఈ ప్రాంతాలు ఇప్పుడు పూర్తిగా ప్రశాంతంగా మారాయని అన్నారు. హింసా మార్గాన్ని వీడిన ఎందరో మన రాజ్యాంగంపై విశ్వాసంతో అభివృద్ధి ప్రవంతిలో కలుస్తున్నారని, ఇది దేశానికి గొప్ప విజయమని మోదీ పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంస్కరణలను కూడా మోదీ ప్రస్తావించారు. నవరాత్రుల తొలి రోజు నుంచే తగ్గిన జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని, 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ద్వారా ప్రజలు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. పలు సంక్షోభాలతో ప్రపంచం అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. సమీప భవిష్యత్తులోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించి, 'ఇది స్వదేశీ!' అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని పెంపొందించాలని,

అన్ని భాషలను గౌరవించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకుని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినప్పుడు దాని కాంతి తగ్గదని, ఇంకా పెరుగుతుందని దీపావళి మనకు నేర్పుతుందని మోదీ అన్నారు. అదే స్ఫూర్తితో సమాజంలో సామరస్యం, సహకారం, సానుకూలత అనే దీపాలను వెలిగిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# అడ్లూరి, శ్రీధర్ బాబే నన్ను బలిచ్చారు..!

- మొదటి పేజి తరువాయి

పదేళ్లు దోచుకున్న అనుభవం ఉందని ఆయన మాటలే వింటారా..?" అంటూ ఫైర్ అయ్యారు. తాము వలసదారులం కాదంటూ తాజాగా పార్టీలోకి చేరి పదవులనుభవిస్తున్న వారిపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చురకలు అంటించారు. మంత్రి శ్రీధర్‌బాబు, అడ్లూరి అడ్డుకోకపోతే ఆ రోజే కథ వేరుండేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్?లో మేం కౌలుదారులం కాదు.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు.

**ఇష్టం లేకుంటే వెళ్లగొట్టండ**

నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా కింద పోరాడుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీలో నిజమైన కార్యకర్తలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకులకు బీర్పూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీల్లో పదవులు ఇస్తున్నారని విమర్శించారు. పెంబట్ల దేవాలయం తప్ప, మిగతా అన్ని కమిటీలు బీఆర్ఎస్ నేతల చేతుల్లోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాస పౌలస్తేశ్వర స్వామి ఆలయ కమిటీలో సైతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనుచరులకు స్థానం కల్పించారని ఆరోపించారు. వలసదారులకు ప్రాధాన్యత ఇస్తూ పోతే ఇక పార్టీలో తాము ఉండి ఎందుకని ప్రశ్నించారు. మీకు ఇష్టం లేకపోతే మమ్మల్ని బయటకు వెళ్లగొట్టండని అన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లో వలసదారుల ముందు తలవంచనని అన్నారు.

**రాత్రులు నిద్రపట్టడం లేదు**

ఒక్కోసారి రాత్రులు నిద్ర కూడా పట్టని పరిస్థితి నెలకొందని జీవన్ రెడ్డి అన్నారు. తమను కొద్దికొద్దిగా చంపకండని అన్నారు. ఒకేసారి నరికేసే నిర్ణయమైనా తీసుకోండని ఆవేదనతో అన్నారు. వలసదారుల్లా దోచుకునే వారిమి కాదని పదవులు ఉన్న లేకపోయినా పార్టీ కోసం ప్రజల కోసం పని చేసే తత్వం తన కార్యకర్తలదని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జీవన్‌రెడ్డి ఆవేదనను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## రామకృష్ణకు ప్రమోషన్..

# సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నిక

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా ఆయనకు లభించిన గుర్తింపు ఈ పదవికి దోహదపడింది. రామకృష్ణ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడంతో, ఏపీ సీపీఐ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. అటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పదవిని కూడా పార్టీ భర్తీ చేసింది. ఏపీ సీపీఐ కార్యదర్శిగా జి.ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వాస్తవానికి ఆగస్టులో ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభల్లోనే నూతన కార్యదర్శి ఎన్నిక పూర్తి కావాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. జాతీయ మహాసభల తర్వాతే ఈ నియామకం ఉంటుందని అప్పట్లో పార్టీ నాయకత్వం స్పష్టం చేసింది. దాని ప్రకారమే తాజా ఎన్నిక జరిగింది.

ఇప్పటిదాకా రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించిన కె.రామకృష్ణ మూడు పర్యాయాలు ఈ పదవిని చేపట్టడంతో, పార్టీ నిబంధనల ప్రకారం ఆయన కొనసాగేందుకు వీల్లేదు. దాంతో, ఆయన స్థానంలో ఈశ్వరయ్యను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

# దీపావళి పండుగ మండల ప్రజల జీవితాలలో వెలుగు నింపాలి.

- అమ్మవారి దీవెనలు ఎల్లవేళలా ఉండాలి.
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని టేకులసోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్. మీడియాతో మాట్లాడుతూ.

దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు.

దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# మండల ప్రజలకు కంచనపల్లి గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కంచన పెళ్లి గ్రామం యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు.

దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు, అమ్మవారి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండాలి.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.

దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు.

దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపు..
- ఈనెల 25 తో ముగియనున్న సర్వే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 21,**తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ఒఒఫ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ '/వశ్రీఖఅస్త్రుఖుతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# జిల్లా కార్యదర్శిగా ప్రవీణ్ -బీజేవైఎం నిర్మల్ జిల్లా కార్యదర్శిగా



**అక్టోబర్ 21 ( సీ కే న్యూస్)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన ముడుగు ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆదేశాలు జారీ చేశారు. ప్రవీణ్ ఇప్పటివరకు బీజేవైఎం జన్నారం మండల అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. బిజెపి పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తించి ఆయనను బీజేవైఎం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ఘనంగా ప్రెస్ క్లబ్ కార్యదర్శి జన్మదిన వేడుకలు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 21,** భద్రాచలం న్యూ బి సి ఏం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్ జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షం లో స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సాయి కౌశిక్ కేక్ కట్ చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ సాయి కౌశిక్ నీ శాలువాతో సత్కరించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పేకాటరాయులపై, టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు



**అక్టోబర్ 21 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట / మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సమాచారం ఆధారంగా మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు చేగుంట పట్టణ పరిధిలో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు, ఈ దాడిలోమొత్తం 8 మంది పేకాట రాయులను అదుపులోకి తీసుకున్నారు, వారి వద్ద నుండి రూపాయలు 58,060 రూపాయల నగదు మరియు 7 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు, నిందితుల నుంచి మరియు స్వాధీనం చేసుకున్న వస్తువులను చేగుంట పోలీస్ స్టేషన్ కు అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు, మాట్లాడుతూ పేకాట జూదం వంటి అక్రమాల కార్యకపాలకు పాల్గొనే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు, ప్రజలు ఇలాంటి వాటికి చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని వారు తెలిపారు,

# స్థానిక ఎన్నికలకు ఇద్దరు పిల్లల నిబంధన తీసివేసినందుకు రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 21.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బందారు మైపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

స్థానిక ఎన్నికలకు ఇద్దరు పిల్లల నిబంధన తీసివేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

స్థానిక ఎన్నికలకు పోటీ చేసేందుకు యువకులకు ఇది చక్కటి అవకాశం అని ఇది హర్షించదగ్గ విషయమని అన్నారు.

# దీపావళి పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ .




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు.

దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# దీపావళి పండుగ భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని.

- బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వర్కట్పల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు.

దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు.

దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- ములకలపల్లి మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 21,**సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించారు.

ఈ పర్యటనలో భాగంగా రాజుపేట గ్రామంలో చింతకాయల నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్‌ను కలెక్టర్ పరిశీలించారు. మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు, కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపడుతున్నట్టు కలెక్టర్‌కు వివరించారు. రైతు తెలిపిన ప్రకారం, 300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరం లో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు, నాటు కోళ్లు, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

తదుపరి పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎండిన చెట్ల కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విధంగా తయారైన బయోచార్‌ను గోమూత్రం మరియు గోవుపేడలో కొన్ని రోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామ పంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని ఆయన ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును కూడా పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించి, వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు.

కేంద్రంలో పెంచిన ఆరు రకాల ఆకుకూరలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆకుకూరలు ఒకేసారి కాకుండా వారానికోసారి మారుస్తూ అందుబాటులో ఉంచాలని సూచించారు. మునగ, వెలగా, చింత, ఉసిరి, కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి %హ+ఖీ% రబ్బీ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు





**అక్టోబర్ 21 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి**
ఉమ్మడి మెదక్ జిల్లా %హ+ఖీ% రబ్బీ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు అండర్-19 విభాగంలో ముగ్గురు విద్యార్థులు (ఇర్ఫాన్, ఆసిప్, అమన్) ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి %హ+ఖీ% రబ్బీ పోటీలకు ఎంపిక అయినట్టు ఉమ్మడి మెదక్ జిల్లా కళాశాలల ప్రధాన కార్యదర్శి గణపతి, గణేష్, ధన్ రాజ్, మారుతి, శ్రీనాథ్, నవీన్ తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా పి.ఇ.టి, పి.డి లు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ఫీజులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి : నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ .



**అక్టోబర్ 21 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (బీఏఎస్) పథకానికి చెందిన పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచిన రూ.200 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫీజులు విడుదల చేయకపోవడంతో బీఏఎస్ పథకం కింద చదువుతున్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యాలు తరగతులకు రానివ్వడం లేదని ఆయన తెలిపారు. దీని కారణంగా విద్యార్థులు చదువులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని న్యాయవాది మోహీద్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం.

- పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం: జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్.
- విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి. : ఎస్పీ రోహిత్ రాజు

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), అక్టోబర్ 21,**
విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు

మంగళవారం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత,ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు. శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని,1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు,దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనం. పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి



సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాభావం తో పని చేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు.అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31 జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు.అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్, డిఎస్పీలు చంద్రభాను, రెహమాన్, మల్లయ్యస్వామి, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**సంస్మరణ దినోత్సవంలో రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపీఎస్**





**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**పోలీసు అరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ గారు అంబర్ పేట కార్ హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర వాదుల చేతులలో అమరవీరులైన 16 పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను తెలుసుకొని మేము ఉన్నామని బరోసా ఇచ్చినారు.

# పాలేరు అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి : మంత్రి పొంగులేటి



- డిసెంబర్ చివరిలోపు కూసుమంచి జూనియర్ కళాశాల నిర్మాణం పూర్తికి ఆదేశం
- ఖమ్మం జిల్లా ఆసుపత్రికి నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యులు అవసరం

**సి కె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి :** పాలేరు నియోజకవర్గ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగం, నాణ్యత ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వైద్య, ఆర్%ఢ%బీ, పంచాయతీ రాజ్, విద్యా శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించి, దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ నాటికి కళాశాల అందుబాటులోకి కూసుమంచి మండలంలో నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల భవన పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. డిసెంబర్ చివరి వరకు నూతన భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టంచేశారు.

**సూపర్ స్పెషాలిటీ వైద్యుల నియామకంపై దృష్టి**

ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా, నెఫ్రాలజీ (మూత్రపిండాల వైద్యం), యూరాలజీ వంటి కీలక విభాగాలకు సంబంధించి అనుభవం ఉన్న వైద్యులను వెంటనే జిల్లా ఆసుపత్రికి కేటాయించాలని డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)ను ఆయన చరవాణి ద్వారా సంప్రదించి కోరారు.

**ఆరోగ్య కేంద్రాల భవనాలపైనా సమీక్ష**

తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల పరిధిలో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనుల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. తిరుమలాయపాలెంలో రూ. 25 కోట్లతో చేపట్టనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తైందని, పనులను త్వరలో క్షేత్ర స్థాయిలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

**ఆర్%ఢ%బీ పనులు వేగవంతం**

పాలేరు నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్%ఢ%బీ (రోడ్లు, భవనాలు) శాఖ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, అన్ని పనులూ నాణ్యతతో, సమాంతరంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమీక్షా కార్యక్రమంలో ఆర్%ఢ%బీ ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కార్యకర్తలకు మార్గనిర్దేశనం

**సి కె న్యూస్ ప్రతినిధి:**జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరుగుతున్న ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఘన విజయం చేకూర్చేందుకు మనమందరం మరింత చురుగ్గా ముందుకు సాగాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కార్యకర్తలకు పిలుపునిచ్చారు.యూసఫ్ గూడలో మంగళవారం ఆయన బస్తీ దవాఖానను సందర్శించిన తర్వాత ప్రగతినగర్ లో ముఖ్య కార్యకర్తలతో కొద్దిసేపు సమావేశమయ్యారు.ప్రతి ఇంటికి వెళ్లి ఏ ఒక్క ఓటరును కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో జరిగిన అభివృద్ధిని, రేవంత్ రెడ్డిలో నెలకొన్న దారుణ పరిస్థితులను వివరించాల్సిందిగా ఎంపీ రవిచంద్ర వారికి మార్గనిర్దేశనం చేశారు.పార్టీ కోసం,మన అభ్యర్థి విజయం కోసం కష్టించి పని చేసే వారిని అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని చెప్పారు. పార్టీ నాయకుడు నవీన్ పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర, సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పర్వతం సతీష్,కోట్ల వినోద్, పవన్ రెడ్డిలు ఆయన చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు ఫయీమ్, ప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకం...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విపత్కర సమయాల్లో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే
- పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సహకారం మరువలేనిది
- ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలి
- పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన పోలీసు అమరవీరులకు ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలని అన్నారు. ప్రభుత్వంలో ప్రతి శాఖ పని తీరులో పోలీస్ సహకారం సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. భూ సేకరణ, ధాన్యం కొనుగోలు, ఎన్నికల నిర్వహణ, శాంతియుతంగా వేడుకలు జరగాలన్నా కూడా ప్రతి ఒక్క అంశంలో పోలీస్ సహకారం అవసరమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా యంత్రాంగానికి పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు.

దీపావళి, హోళి, వినాయక నిమజ్జనం వంటి అనేక పండుగలు ప్రశాంతంగా జరుపు కోవడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని, కృతజ్ఞతగా ఉండాలని, కానిస్టేబుల్ నుంచి డీజీపి వరకు నేర నియంత్రణ కోసం పాటు పడుతారని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే 100 కు ఫోన్ చేస్తారని, అన్ని విపత్కర సమయాలలో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమేనని, 24 గంటల పాటు డ్యూటీలో ఉంటారని అన్నారు. పోలీసులు ప్రతిరోజు కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మన కోసం విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిపట్ల మనం నిరంతరం గౌరవ భావంతో ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 లద్దాక్ ప్రాంతంలో దేశ సరిహద్దు కాపాడటంలో 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి మరణించారని, విధులలో ఉండి మరణించిన పోలీసుల త్యాగాలకు చిహ్నంగా మనం నేడు పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.

గత సంవత్సర కాలంగా భారత దేశ వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడేందుకు 191 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి పోలీసు వ్యక్తికి దేశం మొదటి ప్రాధాన్యతగా ఉండాలని అన్నారు.

డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ యూనిఫామ్ చాలా పెద్ద బాధ్యత అని, ప్రతి రోజు క్రిమినల్స్ తో పోరాటం, చాలా కష్టాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు పకడ్బందీగా ఉండాలంటే పోలీసులు సరిగ్గా పని చేయాలని అన్నారు. పోలీసులు సరిగ్గా పనిచేస్తున్నారు అంటే దానికి వారి కుటుంబాలు కూడా చాలా సహకరిస్తున్నాయని తెలిపారు.

అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, అటవీశాఖ అధికారి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించగా, పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి లు ప్రసాద రావు, రామానుజం, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలర్పించినఅమరవీరులుకు ఘన నివాళులర్పించిన ఎస్సై వీరేందర్.




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను తలుస్తూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన చింతకాని మండల. సబ్ ఇన్స్పెక్టర్ వీరేందర్.

## అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే దీపాన్ని వెలిగించటమే దీపావళి పండుగ లక్ష్యం.

- బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 21,శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో ఘనంగా బౌద్ధ దీపావళి వేడుకలు.అజ్ఞానం అనే చీకటిని తొలగించి జ్ఞానమనే దీపాన్ని వెలిగించటమే దీపావళి పండుగ లక్ష్యమని మణుగూరుకు చెందిన బౌద్ధమత అభిమాని అంగోత్ మంగీలాల్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీ విద్యాభ్యాస పాఠశాలలో మంగీలాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన దీపావళి పండుగ వేడుకల సందర్భంగా ఆయన విద్యార్థులనుదేశించి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా బుద్ధుని ప్రతిమకు ఇరువైపులా దీపాలను ఎంతో అందంగా అలంకరించారు విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బౌద్ధమతంలో దీపావళిని 'ధర్మ దీపావళి' లేదా 'బుద్ధ దీపావళి' అని పిలుస్తారనీ, ఇది జ్ఞానం, ప్రజ్ఞ మరియు కరుణకు ప్రతీక. బౌద్ధులు జరుపుకుంటారన్నారు. హిందూ దీపావళి: హిందూ మతంలో దీపావళిని ముఖ్యంగా లక్ష్మీ పూజతో ముడిపెడతారు మరియు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. నరకాసురుడిని కృష్ణుడు సంహరించిన రోజును కూడా నరక చతుర్దశిగా జరుపుకుంటారు.బౌద్ధ దీపావళి: బౌద్ధమతంలో ఇది జ్ఞానం మరియు కరుణ వంటి బౌద్ధ సిద్ధాంతాలకు సంబంధించినదిగా పరిగణిస్తారు.

బౌద్ధ దీపావళి అనేది ఆధ్యాత్మిక చింతన, జ్ఞానం మరియు కరుణ వంటి విలువలను ప్రోత్సహించే ఒక పండుగ. ఇది కేవలం ఒక పండుగగా కాకుండా, బౌద్ధ సిద్ధాంతాలను మన జీవితంలోకి ఆహ్వానించడానికి ఒక అవకాశంగా భావించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా,మంగీలాల్ కుటుంబ సభ్యులు అనసూర్య, టాటా లాల్, పాఠశాల నిర్వహకులు బి జగన్మోహన్ రెడ్డి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినీ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి పుస్తకాలు పంపిణీ.

భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 21, భద్రాచలంలో డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ విద్యా మద్దతును బలోపేతం చేస్తుంది భద్రాచలంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, భద్రాచలంలోని సైన్స్ (గణితం, భౌతికశాస్త్రం, కెమిస్ట్రీ, బయాలజీ) మరియు ఆర్ట్స్ (కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, సివిక్స్) విభాగాలకు చెందిన విద్యార్థులు అదనపు రిఫరెన్స్ పుస్తకాల కోసం చేసిన అభ్యర్థనపై భద్రాచలం సబ్ కలెక్టర్ వెంటనే స్పందించారు. ఐఐటీ, జే ఈ ఈ, నీట్, సీ ఎల్ ఏ టి, సి యు ఈ టి, మరియు హెూటల్ మేనేజ్మెంట్ ప్రవేశ పరీక్షల వంటి వివిధ పోటీ పరీక్షలకు విద్యార్థులు సమర్థవంతంగా సిద్ధం కావడానికి ఈ పుస్తకాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ చొరవ అకడమిక్ ఎక్సలెన్స్ను ప్రోత్సహించడం, విద్యార్థుల ఆకాంక్షలకు మద్దతు ఇవ్వడం మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అందుబాటులో ఉన్న అభ్యాస వనరులను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ చేస్తున్న కృషిలో ఇది భాగమే.

అంతకు ముందు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల అభ్యర్థనల మేరకు, భద్రాచలం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికలు), మరియు భద్రాచలం జడ్.పి.హెచ్.ఎస్ (బాలికలు), మరింత సౌకర్యవంతమైన మరియు అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి అదనపు సీలింగ్ ఫ్యాన్లు మరియు ట్యూబ్ లైట్లు అందించ బడ్డాయి. డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ విద్యాపరమైన అవస్థాపనను మెరుగుపరచడానికి మరియు విద్యార్థులు వారి విద్యా వృద్ధికి మరియు విజయానికి అవసరమైన సౌకర్యాలు మరియు సామగ్రిని పొందేలా చూసేందుకు కట్టుబడి ఉంది.

## అక్టోబర్ 23న జాబ్ మేళా నిర్వహణ ....

- జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్
- హైదరాబాద్ జెవిజి మేనేజ్మెంట్ లో 200 ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం జెవిజి మేనేజ్మెంట్ హైదరాబాద్ ఏరో స్పేస్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్, ఎలివేటర్స్ మాన్యు ఫాక్చరింగ్ యూనిట్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 23న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్ లో పని చేసే విధంగా టెక్నీషియన్స్ ( ఫ్రెషర్ ) పోస్టుకు ఐ.టి.ఐ., ఎలక్ట్రికల్ ఫిట్టర్స్, టర్నర్స్, మెషినిస్టు, వెల్డర్ అర్హత గల 19 నుండి 22 వయస్సుల యువతీ, యువకులు అర్హులని,ఎంపికైన వారికి వేతనం 11 వేల 500 నుండి 13 వేల వరకు ఉంటుందని అన్నారు.

ట్రైనీ టెక్నీషియన్స్ ( ఫ్రెషర్ ) ఉద్యోగాల ఖాళీలకు 10వ తరగతి, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గల 19 నుండి 23 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల 500 నుండి 14 వేల వరకు వేతనం ఉంటుందని తెలిపారు.

మొత్తం దాదాపు 200 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 9010584000 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అక్టోబర్ 28 లోపు ఎక్స్ రే మెషిన్ కోసం టెండర్లు దాఖలు చేయాలి....

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:అక్టోబర్ 28 లోపు ఎక్స్ రే మెషిన్ కోసం టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎక్స్ రే మిషన్ సరఫరా కోసం షార్ట్ టెండర్ ఆహ్వానిస్తున్నామని ఆసక్తి గలవారు అక్టోబర్ 28 సాయంత్రం 5.00 గంటల లోపు కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో టెండర్లు దాఖలు చేయాలని, తక్కువ ధరకు టెండర్ దాఖలు చేసిన వారికి అక్టోబర్ 29 మధ్యాహ్నం రెండు గంటలకు టెండర్ ఖరారు చేయడం జరుగుతుందని, టెండర్ దాఖలు చేసేవారు 50 వేల రూపాయల డిడి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పేరు మీద తీయాలని డిఎంహెచ్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఈనెల 25 తో ముగియనున్న సర్వే

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -21:తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో తెలంగాణలోని వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు.

భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వ తేదీతో ముగుస్తుందని కలెక్టర్ అన్నారు.




ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ఃషఃష్.వశ్రీఖఅఞ్ఞఖు.స్త్రశీజ.ఱఅ/వశ్రీఖఅఞ్ఞఖుతీఅంఱఅ స్త్ర% అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నవంబర్ నెలాఖరు లోపు ఎన్.హెచ్.ఏ.ఐ. కు భూ బదలాయింపు పూర్తి చేయాలి
- ఆర్బిట్రేషన్ ద్వారా రైతులకు మెరుగైన పరిహారం దక్కుతుంది
- జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -21:జాతీయ రహదారి 163జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి 163జీ పెండింగ్ భూ సేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అమరావతి -నాగపూర్ జాతీయ రహదారి 163జీ క్రింద వైరా, బోనకల్, చింతకాని మండలంలో చెల్లింపులకు సంబంధించి ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపించామని, ఇక్కడ భూ బదలాయింపు జరిగినందున పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని అన్నారు.

రఘునాధపాలెం మండలం వివి పాలెంలో 2.32 హెక్టార్ల భూ సేకరణ 3డీ గెజిట్ ప్రచురించి నవంబర్ చివరి నాటికి అవార్డు పాస్ చేసి భూ సేకరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివి పాలెం గ్రామంలో 9.98 హెక్టార్లకు సంబంధించి అవార్డు పాస్ చేశామని, వీరికి పరిహారం అందించి నవంబర్ 15 నాటికి ఈ భూమి జాతీయ రహదారి వారికి బదలాయించాలని అన్నారు.

భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్బిట్రేషన్ పెంచే అవకాశం ఉందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించి భూ సేకరణ వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు పరిహారం అందించే సమయంలో ఆ ప్రాంతంలో అత్యధికంగా జరిగిన రిజిస్ట్రేషన్ విలువ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

చింతకాని మండలం వందనం గ్రామంలో పెండింగ్ స్ట్రక్చర్ పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలని, ఆర్ అండ్ బీ, అటవీ శాఖ, హర్టీకల్చర్ విభాగాలు క్షేత్రస్థాయిలో వెంటనే పర్యటించి చెల్లించాల్సిన పరిహారం సంబంధించి నివేదిక తయారు చేయాలని అన్నారు.

ఖమ్మం- విజయవాడ సంబంధించి ప్యాకేజీ 2 క్రింద ఎర్రుపాలెం మండలంలోని రెమిడిచెర్ల, ఎర్రుపాలెం, తక్కలపాడు గ్రామాలలో రీ-సర్వే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, దీనిని ఖమ్మం ఆర్డీవో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

వరంగల్ -ఖమ్మం ప్యాకేజీ 3 కి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం తీర్దాల, రేగుల చలక, కామాంచికల్ గ్రామాలకు సంబంధించి బాధితులకు పరిహారం పంపిణీ పూర్తి చేసి సదరు భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు.

తీర్థాల, రేగులచలక, కామాంచికల్, మల్లెమడుగు, రఘునాథపాలెం గ్రామాలకు సంబంధించి కోర్టు స్టే జూన్ 10 న ముగిసిన నేపథ్యంలో పరిహారం సంబంధిత కోర్టులలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, ఈ ప్రక్రియ అక్టోబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం జిల్లా పరిధిలో ఎన్.హెచ్. 365 ఏ, బీ, 563 జి సంబంధించి బ్లాక్ స్పాట్స్ గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బైపాస్ రోడ్డు మీద వచ్చిన క్రాక్స్, గుంతలు పూడ్చి వేయాలని అన్నారు. బైపాస్ సెక్షన్ లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించని పక్షంలో వన్ టైం ఇంప్రూవ్ మెంట్ పనులు చేపట్టాలని కలెక్టర్ ఎన్.హెచ్. అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో నేషనల్ హైవే పి.డి. దివ్య, తహసీల్దార్లు, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సెక్షన్ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.....

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

డిసెంబర్ చివరి వరకు కూసుమంచి జూనియర్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

ఖమ్మం జిల్లా ఆసుపత్రికి నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యులను కేటాయించాలి

కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి, :**
పాలేరు నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
మంత్రి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ, ఆర్ అండ్ బీ , పంచాయతీ రాజ్, విద్యా శాఖలపై అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండల పరిధిలో నూతనంగా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణ పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. 25 కోట్ల రూపాయలతో తిరుమలాయపాలెం మండలంలో చేపట్టనున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులకు టెండర్ పూర్తయిందని, త్వరలో ఈ పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభం కావాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.
ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండాలని, నెఫ్రాలజీ, యూరాలజి వంటి వైద్యులు ఖమ్మం జిల్లా ఆసుపత్రికి కేటాయించాలని డీఎంఈను చరవాణి ద్వారా మంత్రి కోరారు.
పాలేరు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న ఆర్ అండ్ బీ శాఖ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించిన మంత్రి నాణ్యతతో కూడిన పనులు సమాంతరంగా జరగాలని అన్నారు.
కూసుమంచి మండలంలో జరుగుతున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి డిసెంబర్ చివరి వరకు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక డంప్ ఏర్పాటు
- లబ్ధిదారులకు సకాలంలో ఇండ్ల బిల్లులు అందించేలా చర్యలు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభ్యతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, :**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభ్యతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక సమస్య కారణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆలస్యం అవుతుందని, ఈ సమస్య పరిష్కారం కోసం ముదిగొండ మండలం నుంచి ఇసుక స్టాక్ తెప్పించి చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక డంప్ ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణానికి ఎక్కడ ఎటువంటి సమస్య రాకుండా చూడాలని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక సరఫరాలో మండల స్థాయిలో ఉన్న సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి పరిష్కరించాలని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, హౌసింగ్ ఏఈ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి లో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి మంగళవారం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, 25 కోట్ల రూపాయల వ్యయంతో పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 24.70 కోట్ల వ్యయంతో సివిల్ పనులు, 30 లక్షలతో పరికరాలను చేపట్టామన్నారు. కళాశాల బ్లాక్ ను జిం2 లో 3 ఫ్లోర్ లలో, హాస్టల్ బ్లాక్ ను జిం3 నాలుగు ఫ్లోర్ లలో నిర్మాణం చేపట్టామన్నారు.
హాస్టల్ భవన నిర్మాణం పనులు తుది దశలో ఉండగా, కళాశాల నిర్మాణ పనులకు సంబంధించి టైల్స్, సానిటరీ, వాల్ పుట్టి పనులు పురోగతిలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. చేపట్టాల్సిన పనుల విషయమై మంత్రి, అధికారులకు పలు సూచనలు చేశారు. మిగులు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, భవనాలను అందుబాటులోకి తేవాలన్నారు.
ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వంసమైన రహదారుల దుస్థితి ప్రభుత్వానికి తెలిసేలా బీఆర్ఎస్ డిజిటల్ క్యాంపెయిన్



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**జిల్లాలో ధ్వంసమైన రహదారులను తీరుతెన్నులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ చేపట్టారు. ఇందులో భాగంగా కొత్తగూడెం-ఖమ్మం మార్గంలోని జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండా వద్ద ధ్వంసమైన ప్రధాన రహదారిపై కూర్చొని నిరసన తెలిపారు. ఆ రహదారులు ధ్వంసమైన తీరు కన్పించేలా సెల్ఫీలు దిగి ప్రసార మాధ్యమాలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ.. ధ్వంసమై, గుంతలమయమై ప్రమాదభరితంగా ఉన్న రహదారులకు వెంటనే ఈ మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

## లోడి బాలమ్మ గారి కుటుంబానికి ఆర్థిక సహాయం



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**అందరితో అన్యూనతగా ఉంటూ అందరితో ఆప్యాయతగా మాట్లాడుతూ నవ్విస్తూ ఉన్న బాలమ్మ గారు ఈటీవల అనారోగ్యం తో మరణించిన విషయం తెలిసి చలించిపోయాము ఎలాగైనా వారి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని 25000/- నగదుకు బృందంగా ఏర్పడి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని అందించల నిర్ణయాని తీసుకుని వారి కుటుంబానికి తోటి గ్రామ పెద్దల సమక్షం లో ఇవడం జరిగింది

ఈ బృందంనికి సహకరించిన వారు
1. రగాటి ఆనంద్ 3000/-
2. బీసు శ్రీహరి 2500/-
3. మాద రమేష్ ఘట్కేసర్ 2500/-
4. మాద మహేష్ 2000/-
5. బీసు శ్రీను 1500/-
6. బొడిగె నవీన్ 1500/-
7. బొడిగె వినయ్ 1000/-
8. మాద నవీన్ 1000/-
9. నోముల నరేష్ 1000/-
10. బండ సాయి కుమార్ 1000/-
11. మాద చందర్ 1000/-
12. పంజాల సందీప్ 1000/-
13. వేములకొండ మహేష్ 1000/-
14. లోడి సునీల్ 1000/-
15. లోడి సందీప్ 1000/-
16. లోడి మల్లేష్ 1000/-
17. బీసు నరేష్ 1000/-

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు ఉచిత ఇసుక టోకెన్లు పంపిణీ, ఎంపీడీవో చెన్నారెడ్డి



**అక్టోబర్ 21 (సి కేన్యూస్) చేగుంట:**చేగుంట మండల్ రుక్మాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక టోకెన్లను పంపిణీ ఎంపీడీవో చిన్నారెడ్డి, గృహనిర్మాణ శాఖ ఏఈ రియాజొద్దీన్, రెడ్డిపల్లి, పిఎసిఎస్ చైర్మన్ మ్యాకల పరమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.
మంగళవారం చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో రుక్మాపూర్ గ్రామానికి చెందిన 18 మంది ఇందిరమ్మ ఇండ్ల
లబ్ధిదారులకు రెండు ట్రాక్టర్ల చొప్పున టోకెన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు మాసాయిపేట మండలం లోని హల్దీ వాగు నుంచి తీసుకెళ్లడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు చేగుంట ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, గృహనిర్మాణ శాఖ ఏఈ రియాజుద్దీన్, పిఏసీఎస్ చైర్మన్ పరమేష్, రుక్మాపురం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు,

## మధిరకు దక్కనున్న మరో గౌరవం..

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విధేయుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డినీ వరించునున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేరు దాదాపుగా ఖరారు.
- ప్రజాప్రతినిధుల, నాయకుల కార్యకర్తల అభిప్రాయ స్వీకరణలలో వేమురెడ్డికే సుముఖం..

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
మధిర ప్రాంతం ఎంతో రాజకీయ చైతన్యాన్ని కలిగి రాష్ట్రంలోనే విభిన్న పరిస్థితులు కలిగిన ప్రాంతంగా చరిత్ర ఉంది. ఇంతటి చరిత్ర కలిగిన మధిర నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ద్వారా మరో అరుదైన గౌరవం దక్కబోతుంది.
మధిర మండలం మడపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడిగా విశ్వసనీయతకు నిబద్ధతకు ఆశించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించబోతోంది విషయం తెలిసిన మధిర నియోజకవర్గ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. భట్టి విక్రమార్క వెంట గత 20 సంవత్సరాలుగా పార్టీ పిలుపుమేరకు విధేయతతో పనిచేస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు భట్టి విక్రమార్క గారు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య భూమిక పోషించారు.
కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా నిబద్ధతగా పనిచేసిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి రాబోతుందన్న విషయాన్ని తెలుసుకున్న నాయకులు కార్యకర్తలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయాలు మరింత మెరుగా తీర్చిదిద్దేందుకు బట్టి విక్రమార్క వారి ముఖ్య అనుచరులైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కట్టబెట్టబోతున్నందుకు ప్రజల్లో హర్షద్వానాలు రేకెత్తుతున్నాయి.



## పోలీస్ వారి త్యాగం చిరస్మరణీయం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
మన భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన పోలీస్ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ విధి నిర్వహణలో అసువులు బాసిన వీరుల వారి సేవలు త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి శాంతి భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీసులందరికీ సెల్యూట్...
వారికి నా వందనం
పోలీస్ అమరవీరుల కుటుంబాల బాధ్యత తెలంగాణ ప్రభుత్వం కంటికి రెప్పలా చూసుకోవాలి
పోలీస్ వారి ధైర్యమే
మనందరి రక్షణ
బండి ఉప్పలయ్య గౌడ్
బిజెపి నాయకులు

## చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ వారి ఆధ్వర్యంలో వాల్ రైటింగ్



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**భారత గడ్డపై సిపిఐ పార్టీ వందేళ్ళ(100) పండుగా సందర్భంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే మహా ప్రదర్శిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ వారి ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ రాయించడం జరిగినది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఏపూరి రవీంద్రబాబు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మండల నాయకులు పదిలం వెంకటనరసయ్య గ్రామ శాఖ కార్యదర్శి చాట్ల రమేష్ షేక్ జాన్ కొమ్ము ఫిలిప్స్ తదితరులు ఉన్నారు

# దీపిక ఇక డేట్ అయిపోయిన హీరోలకే సూటబుల్



దీపిక పదుకొనే బ్యాక్ టు బ్యాక్ బిగ్ బ్లోని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ప్రభాస్ సరసన వరుసగా రెండు పాన్ ఇండియా సినిమాల్లో అవకాశం వస్తే, ఆ రెండిటినీ తన అవివేకంతో కోల్పోయిందని చాలా మంది క్రిటిసైజ్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఇండస్ట్రీలో ట్రెండింగ్ డైరెక్టర్లుగా పాపులరైన సందీప్ రెడ్డి వంగా, నాగ్ అశ్విన్ లతో కలిసి పని చేసే అవకాశాన్ని కాలరాసుకుంది. ఆ రెండు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వైదొలగడమే గాక, తాను తన 18 ఏళ్ల కెరీర్ లో ఒకే హీరోతో ఆరు సార్లు కలిసి పని చేసాను! అంటూ చాలా అమాయకంగా షారూఖ్ పేరును సూచించింది. ఖాన్ నటిస్తున్న కింగ్ సెట్స్ లో చేరినట్టు కూడా వెల్లడించింది. -ఓం శాంతి ఓం-లో నటించినప్పుడు షారూఖ్ నేర్పించిన విద్య గురించి కూడా చాలా ఘనంగా చెప్పుకొచ్చింది. తన వ్యక్తిగత సౌకర్యానికి భంగం కలిగే విధంగా షూటింగులకు హాజరు కాలేనని తెగేసి చెప్పింది. అయితే దీనిపై చాలామంది కొంటె నెటిజనులు టైమింగ్ లీ పంచ్ లు వేస్తున్నారు. కింగ్ ఖాన్ వయసు కొన్ని దినాలు గడిస్తే 60కి చేరుకుంటుంది. షష్టిపూర్తికి చేరువవుతారు. ఆయన ఓల్డ్ స్కూల్ ని దీపిక ఫాలో అవుతోందని కొందరు సెటైర్లు వేస్తున్నారు. జమానా కాలంలో ఫార్ములాను ఇప్పటి జెన్ జెడ్ ట్రెండ్ కి అప్లయ్ చేయాలనుకుంటే నష్టపోయేది దీపిక మాత్రమేనని కూడా సూచిస్తున్నారు. 60 ప్లస్ ఖాన్ లతో అవకాశాల కోసం 40 ప్లస్ యువహీరోలతో అవకాశాల్ని కాదనుకోవడం సరికాదని సూచిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాల్లో 45 వయసు యువకుడైన ప్రభాస్ తో నటించే అవకాశం వస్తే, కాలదన్నుకోవడం అవివేకమని, రెండు సినిమాల రూపంలో ఏకంగా రూ.40 కోట్లు నష్టపోయిందని కూడా విశ్లేషిస్తున్నారు. ఈ నష్టం ఇక్కడితో ఆగిపోదు.. రెండు భారీ చిత్రాల నుంచి తొలగించారనే అపప్రద కారణంగా, ఇతర పెద్ద బ్యానర్లు కూడా అవకాశాలిచ్చేందుకు వెనకాడితే ఆ నష్టం 100 కోట్లు! అని కూడా విశ్లేషిస్తున్నారు. ప్రభాస్ మరోసారి దీపికను పిలిచి అవకాశం ఇవ్వగలడా? అనేది ఒక పెద్ద చిక్కు ప్రశ్న. ఎవరైనా నటి కన్వామ్ గా హిట్లు కొట్టే దర్శకులతో ట్రెండ్ లో ఉన్న హీరోతో క్రేజీ సినిమాల్లో నటించినప్పుడే బ్రాండ్ అండార్స్ మెంట్లలోను దూసుకుపోగలదు. ఆ రకంగా వాటికి కూడా గండి పడినట్టేనని కూడా అంచనా వేస్తున్నారు. అసలే కెరీర్ బ్యాడ్ ఫేజ్ లో ఉన్న ఈ సమయంలో దీపిక ఇలాంటి తప్పు చేయకూడదని కూడా సూచిస్తున్నారు.



కావ్య థాపర్ టైమ్‌లెస్ ఎత్నిక్ స్టైల్‌తో ఆకట్టుకుంది



శివంగి వర్మ తాజా స్నాప్‌లలో ఉష్ణోగ్రతను పెంచారు

# 2026 నుంచి మెగా కోడలు మళ్లీ బిజీ బిజీ!

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లైన దగ్గర నుంచి సినిమాలకు దూరమైన సంగతి తెలిసిందే. కోడలిగా ఇంటి బాధ్యతలకే పరిమితమయ్యారు. పెళ్లైన తర్వాత %-%లీలావతి%-% సినిమాకు కమిట్ అయి పట్టా లెక్కిం చినా సీరియస్ గా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఆ సినిమా ఇంకా ఆన్ సెట్స్ లోనే ఉంది. పెళ్లికి ముందు ఓ తమిళ సినిమా కు కమిట్ అయింది. ఆ సినిమా కూడా ఇంకా రిలీజ్ అవ్వలేదు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ కానుంది.

**కుటుంమంతా సంతోషంగా:**

మరి తాజా పరిణామాల నేపథ్యంలో మెగా కోడలు మళ్లీ సినిమాల్ని సీరియస్ గా తీసుకోతున్నారా? మును పటిలా బిజీ నటిగా మారే ప్రణాళిక సిద్దం చేస్తున్నారా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ఇటీవలే లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో మెగా ఫ్యామిలీ ఫుల్ ఖుషీగా ఉంది. ఇల్లాంతా ఆడ పిల్లలతో నిండిపోయింది వారసుడు కావాలి అంటూ చిరంజీవి అన్న నేపథ్యంలో వరుణ్ తేజ్ కు కొడుకు పుట్టడంతో ఆయనెంతో సంతోషంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో లావణ్య త్రిపాఠి మళ్లీ నటిగా బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**సినిమాలతో మళ్లీ బిజీ:**

వచ్చే ఏడాది మిడ్ నుంచి మళ్లీ లావణ్య సీరియస్ గా కెరీర్ పై దృష్టి పెట్టే అవకాశం ఉందంటున్నారు. కొత్త సినిమాలతో జోరు పెంచాలని ఆమె కూడా ఆసక్తిగా ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం లావణ్య బాలింత కావడంతో విశ్రాంతిలో ఉన్నారు. కోలుకున్న అనంతరం మళ్లీ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో పెళ్లికాని నటీమణులు కంటే పెళ్లైన నటులకే ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకునే వారు వారే.



**రెండు ప్రయాణాలు సాఫీగా:**

పారితోషికం కూడా రెట్టింపు అందు కుంటున్నారు. ఈ నేపథ్యంలో లావణ్య కూడా కంబ్యాక్ అవ్వడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రోఫెషనల్ గా మెగా ఫ్యామిలీ ఎలాంటి అడ్డంకి చెప్పదు.
కావాల్సినంత స్వేచ్ఛ కల్పిస్తున్నారు. ఇప్పటికే నిహారిక కూడా సినిమాలతో యాక్టివ్ అయిన సంగతి తెలిసిందే. చిరంజీవి పెద్ద కుమార్తె సుస్మిత ఇంతకాలం మీడియా కంట కనిపించడం తక్కువైనా? నిర్మాతగా మారిన నేపథ్యంలో సుస్మిత కూడా నెట్టింట వైరల్ అవుతున్నారు. ఇలా మెగా ఫ్యామిలీ నుంచి ఇద్దరు ప్రోపెషనల్ - పర్సనల్ కెరీన్ ని బ్యాలెన్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లావణ్య త్రిపాఠి కూడా స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి.